క్లుప్తంగా

రాజీతో సమస్యలు పరిష్కరించుకోవాలి



మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జీలు

హుజూరాబాద్: రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సబ్ జడ్జి పీబీ కిరణ్ కుమార్ సూచించారు. శనివారం హుజూరాబాద్ కోర్టు ఆవరణలో నిర్వహించిన మెగాలోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. సమయం చాలా విలువైందన్నారు. సమాజంలో మహిళ పాత్రపై వివరించారు. కార్యక్రమంలో మేజిస్ట్రేట్‌లు జి.స్వాతి, పద్మ, సాయిశ్రీ., బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, కార్యదర్శి మట్టెల తిరుపతి, ఏసీపీ గుర్రం శ్రీనివాస్, సీఐలు తిరుమల్‌గౌడ్, రవి, బార్ అసోసియేషన్ , లోక్ అదాలత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి



మంత్రి సురేఖకు వినతిపత్రం ఇస్తున్న ప్రణవ్

హుజూరాబాద్/ఇల్లందకుంట: రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ఆలయాల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ కమిటీని త్వరలోనే ఏర్పాటు చేసి, బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి వివరించారు.

మానవత్వం చాటిన వైద్యురాలు



క్షతగాత్రునికి చికిత్స చేస్తున్న చందన

జమ్మికుంట: వావిలాల పీహెచ్‌సీ వైద్యురాలు డా.చందన మానవత్వం చాటారు. శనివారం మండలంలోని కోరపల్లి గ్రామానికి శ్రీకాంత్ బైక్‌పై కుటుంబసభ్యులతో వస్తున్న క్రమంలో తనుగుల సమీపంలో గుర్తు తెలియని కారు ఢీ కొట్టింది. ఈప్రమాదంలో శ్రీకాంత్, అతడి కుమారునికి తీవ్రగాయాలయ్యాయి. అదేసమయంలో వావిలాల పీహెచ్‌సీలో విధులకు వెళ్తున్న డా.చందన స్పందించి క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

హుజూరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 4వ వార్డులో శనివారం మాజీ వార్డు కౌన్సిలర్ తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 300 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాధిక, కమిషనర్ సమ్మయ్య, ఆస్పత్రి యాజమాన్యం నంభి భరణికుమార్, ముష్కె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

చొప్పదండి: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థులకు చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐదో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులలో రుగ్మతలను గుర్తించి మందులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, రత్నరాణి, స్వాతి, పి.సమత, సీహెచ్‌వో వెంకటస్వామి, శ్రీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

తిమ్మాపూర్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూర్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి కోరారు. శనివారం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందించారు. అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. మండల ఉపాధ్యక్షులు అలువాల సంపత్, కార్యదర్శి తాటిపెల్లి సంపత్, అలువాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళ.. ఆనందహేళ



తిమ్మాపూర్: మహిళా ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మాజీ జెడ్పీటీసీ పద్మ, మాజీ ఎంపీపీ వనిత

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఆయా మండలాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించా రు. గంగాధర మండలం మధురానగర్‌లో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత కేక్‌కట్ చేశారు. శంకరపట్నం మండలం కేశవపట్నంలో మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జమ్మికుంట పత్తి మార్కెట్‌లో బాల వికాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా చైర్‌పర్సన్ పూల్లూరి స్వప్నసదానందం తదితరులు పాల్గొన్నారు. గన్నేరువరం మండలం ఖాసీంపేటలో మహిళా రైతులు కేక్‌కట్ చేశారు. ఎస్సై నరేశ్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లను సత్కరించారు. చిగురుమామిడి మండలం ఇందుర్తిలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ మారెల్ల శ్రీలత కేక్ కట్‌చేశారు. హుజూరాబాద్ పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో మహిళా పోలీసులను ఏసీపీ శ్రీనివాస్‌జి సన్మానించారు. చొప్పదండి పట్టణంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, ఎస్సై అనూష, డాక్టర్ ప్రీతి పాల్గొని మండల సమాఖ్య సభ్యులను సన్మానించారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో మాజీ జెడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ ఆధ్వర్యంలో మాజీ మహిళా ప్రజాప్రతినిధులను సన్మానించారు.

– గంగాధర/శంకరపట్నం/జమ్మికుంట/గన్నేరువరం/చిగురుమామిడి/హుజూరాబాద్/చొప్పదండి



గన్నేరువరం: కేక్ కట్ చేస్తున్న మహిళా రైతులు



చొప్పదండి: కేక్ తినిపిస్తున్న ఎస్సై అనూష



హుజూరాబాద్: ఏసీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మహిళా పోలీసులు



శంకరపట్నం: కేక్ కట్ చేస్తున్న మహిళలు



జమ్మికుంటలో..



గంగాధర: ప్రజాకార్యాలయంలో మహిళా దినోత్సవం



చిగురుమామిడి: ఇందుర్తిలో కేక్ కట్ చేస్తున్న శ్రీలత

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

• ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్‌రూరల్: మహిళలు అన్నిరంగాల్లో ముందుకు పోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని పచ్చునూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సతీమణి అనురాధతో కలిసి హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో విజయాలు సాధిస్తున్నారని, అంతరిక్ష ప్రయాణాలు, పరిశోధనలు, ఆటపాటలతో దేశానికి కీర్తిని సంపాదిస్తున్నారని కొనియాడారు. గ్రామంలో రూ.1.38 లక్షలతో అభివృద్ధి పనులు చేసేందుకు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, మాజీ ఎంపీపీ సులోచన పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

నూతన ఆవిష్కరణలతో సృజనాత్మకత పెంపు

మానకొండూర్: నూతన ఆవిష్కరణలు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వేద ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, దేవయ్య, నరేశ్, అంజిత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఆవిష్కరణకు అన్ని పార్టీలు సహకరించాలి

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ కోసం ఈనెల 10 నుంచి రిలే దీక్షలు చేపట్టాలని జేఏసీ నిర్ణయించింది. జేఏసీ కన్వీనర్లు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల మధ్య ఏర్పడ్డ సమాచారలోపంతో విగ్రహాలు ఆవిష్కరణకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో మండలంలోని అన్నీ రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. రిలే దీక్షలో పౌరులందరూ పాల్గొనాలని పేర్కొన్నారు. దీక్షలకు అనుమతివ్వాలని తిమ్మాపూర్ సీఐ స్వామి, ఎస్ఐ వివేక్‌కు వినతిపత్రం అందించారు.



సమావేశంలో జేఏసీ కన్వీనర్లు

తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు ఫోన్ ద్వారా సమాచారం తెలిపినట్లు జేఏసీ కన్వీనర్‌లు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్ తెలిపారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కనకం రాములు, తదితరులు పాల్గొన్నారు.

పుష్పార్చన.. అభిషేకం

రామడుగు: రామడుగు మండలం వెదిరలో శ్రీవేంకటేశ్వరస్వామి, వెలిచాలలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో శనివారం బ్రహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.

రుద్రాభిషేకం

జమ్మికుంట: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పట్టణంలోని శ్రీవిశ్వేశ్వరస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అర్చకుడు వేణుగోపాల్ శర్మ, అన్నపూర్ణ సేవా సమితి, భవాని భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం, ప్రసాద వితరణ చేశారు.



పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు

రుణాలు మాఫీ చేయాలి

శంకరపట్నం: పాడి గేదెల పెంపకం కోసం బ్యాంక్‌లో తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని పాడిరైతులు కోరారు. మండలంలోని కేశవపట్నం, తాడికల్ గ్రామానికి చెందిన రైతులు శనివారం విలేకరులతో మాట్లాడారు. తొమ్మిదేళ్ల క్రితం కేశవపట్నంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో ఐదుగురు రైతులను గ్రూప్ చేసి ఒక్కొక్కరికి రూ.40వేల రుణం ఇచ్చారని పేర్కొన్నారు. పాడిగేదెల పాలను డెయిరీకి పోసి వచ్చిన డబ్బులను బ్యాంక్ ఏజెంట్ అందించామని, బ్యాంక్ ఏజెంట్ చనిపోవడంతో కొన్ని రోజులుగా వసూళ్లు చేయలేదని, ఇప్పుడు ఒక్కొక్కరు రూ.1లక్ష బ్యాంక్‌లో అప్పు ఉందని చెల్లించాలని బ్యాంక్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. పంట రుణాలు మాఫీ చేసిన మాదిరిగానే పాడిరైతుల రుణాలను మాఫీ చేయాలని రైతులు గరిగె కోటేశ్వర్, మొలుగూరి తిరుపతి, దొంగల సతీశ్, జనగాం రమేశ్, దొంగల లక్ష్మణ్ కోరారు.

నియామకం



నియామక పత్రం తీసుకుంటున్న పద్మ

శంకరపట్నం: కాంగ్రెస్ పార్టీ శంకరపట్నం మండల అధ్యక్షురాలిగా ధర్మారం గ్రామానికి చెందిన చింతిరెడ్డి పద్మ రెండోసారి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు బస్వయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిలకు పద్మ కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం



అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్‌లో శనివారం పురుషుల పొదుపు సంఘం వార్షిక మహాసభ నిర్వహించారు. ఆదాయం, వ్యయాలపై చర్చించి పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ నారగోని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బింగి రాజేంద్రప్రసాద్, పర్యవేక్షకుడు బింగి వెంకటేశ్, గౌరవ సలహాదారు బింగి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లను ఎన్నుకున్నారు.

ప్రమాణస్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

జమ్మికుంట: పట్టణంలోని అవోపా భవనంలో అధ్యక్షుడు అకినపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేశ్, ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు, అదనపు ప్రధాన కార్యదర్శి రావికంటి పవన్‌కుమార్, ఉపాధ్యక్షులు గందె ప్రవీణ్, కుమార్, బచ్చు శివకుమార్, సంయుక్త కార్యదర్శులు తాడిశెట్టి సురేశ్, యంసాని రమేశ్, చందా శివకుమార్, యాదా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూల్లూరి చంద్రశేఖర్, యాద చంద్రశేఖర్, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర ప్రసాద్, పూర్వ అధ్యక్షుడు నరసయ్య, దేవా రామనాథం, జిల్లా బాధ్యులు బాదం రమేశ్‌బాబు, బాదం సురేశ్‌బాబు, దేవునూరి సాంబయ్య, లెంకలపెల్లి శరత్‌కుమార్, రాయికంటి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



శంకరపట్నం: మండలంలోని మక్త గ్రామం నుంచి వీణవంక మండలం చల్లూర్‌కు వెళ్లే దారిలో బ్రిడ్జి గోడను వాహనం ఢీకొనడంతో ధ్వంసమైంది. రోడ్డుపై వాహనాలు వెళ్లేటప్పుడు ఊగుతోంది. ధ్వంసమైన గోడను తొలగించి మళ్లీ నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
అమీర్‌పాషా, డీఈ, సెల్ నంబర్: 94408 18510

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ఆలయ గోపుర శిఖరాలు బహూకరణ

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ గుడికి మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ గోపుర శిఖరాలు (గోపురాల కలశాలను) బహూకరించారు. ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి నిర్మించారు. ఈ సందర్భంగా అనిల్‌గౌడ్‌ను ముదిరాజ్ కులస్తులు అభినందించారు. వేదపండితులు చిమిరాల రామకృష్ణచార్యులు, కలకుంట్ల శేషాచార్యులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గికురు మల్లయ్య, కొలకాని రాజయ్య, కొలకాని సాయిలు, బినపెల్లి రాజయ్య, బినపల్లి శ్రీనివాస్, బినపల్లి రాయమల్లు, బినపెల్లి శ్రీనివాస్, కొలకాని మల్లేశ్, కొలకాని కనకయ్య, బినపల్లి నర్సయ్య, గుంటి కిష్టయ్య, నార్ల అశోక్, గుర్రం జగదీశ్, నాంపల్లి శంకర్, రావుల మల్లేశం, నాంపల్లి బొందయ్య, నాంపల్లి కిష్టయ్య, బినపల్లి పోశమల్లు, బినపల్లి అనిల్, కొలకాని సాగర్, కొలకాని శేఖర్, బినపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ గోపుర శిఖరాలు బహూకరిస్తున్న అనిల్‌గౌడ్

నేటి నుంచి గర్శకుర్తి వెంకన్న బ్రహ్మోత్సవాలు

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం సాయంత్రం ప్రారంభమవుతాయని ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. చివరిరోజు శనివారం ఉదయం రథోత్సవం, తదితర పూజలతో బ్రహ్మోత్సవాలు ముగిస్తారు. రోజూ శివరామకృష్ణ భజన మండలి, సత్యసాయి యోగా మండలి, దేవిఉత్సవ కమిటీ వారిచే భజన కార్యక్రమాలుంటాయని, స్వామివారి కల్యాణం రోజున అన్నదానం నిర్వహిస్తామని అధ్యక్షుడు తెలిపారు.



ముస్తాబైన ఆలయం (ఉత్సవమూర్తులు ఇన్‌సెట్‌లో)

చలివేంద్రం ప్రారంభం

చొప్పదండి: పట్టణంలోని హైవే రోడ్‌లో చేయూత వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ అనూష శనివారం ప్రారంభించారు. అలాగే కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు 300 మజ్జిక పాకెట్లను అందించగా ఎస్ఐ ఆధ్వర్యంలో బాటసారులకు పంపిణీ చేశారు. సభ్యులు మహేశుని మల్లేశం, జిట్ట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

11 శాతం రిజర్వేషన్ కల్పించాలి

సైదాపూర్: ఎస్సీ వర్గీకరణలో 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మార్పీస్ నాయకులు శనివారం మండల కేంద్రంలో డప్పుల ప్రదర్శన చేపట్టారు. జస్టిస్ అక్తర్ నివేదికలో కొన్ని సవరణలు చేయాలని, వచ్చే మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తిని సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయాలని ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకుడు మారపెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కలువల మల్లయ్య, రవీందర్, మారుపాక తిరుపతి, సంగాల రమేశ్, రవీందర్, అడ్వకేట్ వెంకటేశ్వర్‌రావు, రాజమల్లు, కొండయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి పరీక్ష నిర్వహణకు కేంద్రం ఏర్పాటు చేయాలని జనతాదళ్ (సెక్యూలర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. జమ్మికుంట చుట్టుపక్కల ప్రాంతల్ల నుంచి వచ్చి ఓపెన్ స్కూల్‌లో చదువుకుంటున్నారని, పరీక్షల సమయంలో హుజూరాబాద్‌లో కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల దూరభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లె శివారు తుమ్మవానిపల్లెలో ఉపాధి పథకంలో రూ.15 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. నాయకులు బామండ్ల ఆంజనేయులు, తుమ్మ ప్రభాకర్, పోలవేని మల్లేశం, కుసుంభ తిరుపతి, పకిడె వీరేశం, మాశం మీనయ్య, తుమ్మ చందు, దానబోయిన లక్ష్మయ్య, కర్ర కొమురయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

శంకరపట్నం: మండలంలోని ముత్తారం శివారులో శనివారం ధర్మారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి పుష్ప ద్విచక్రవాహనంపై నుంచి పడి తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఆధార్ అప్‌డేట్ కోసం పుష్ప తన కుమారుడు చరణ్‌తో కలిసి ద్విచక్రవాహనంపై కేశవపట్నంలోని మీ సేవ కేంద్రానికి వెళ్తుండగా వాహనం అదుపుతప్పింది. చరణ్ రోడ్డుపక్కన వరిపొలంలో పడిపోగా, రోడ్డుపై పడిన పుష్పకు తీవ్రగాయాలు కావడంతో 108లో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.